'స్థానిక' ఎన్నికల్లో లబ్ధి కోసమే భరోసా

- ఫసల్‌కు రూ.7500 ఇస్తామని చెప్పి రూ.6 వేలే ఇస్తున్నరు
- మిగిలిన రూ.1500 ఎప్పుడిస్తరో చెప్పాలి
- కాంగ్రెస్ నేతలు తపస్సు చేసినా ఆ పార్టీకి ప్రజలు మళ్లీ ఓట్లేయరు
- జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్

మాట్లాడుతున్న జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్, పక్కన బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్, జూన్ 21: 'స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ సర్కారు ఏదో నామమాత్రంగా రైతు భరోసా ఇస్తున్నది. ఇచ్చిన మాట ప్రకారం ఫసలుకు రూ.7500 ఇవ్వాలి. కానీ ఇప్పుడు రూ.6వేలే ఇస్తున్నరు. మిగిలిన రూ.1500 ఎప్పుడిస్తరో చెప్పాలి' అని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేశ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలు హామీలిచ్చి ఎగ్గొట్టిందని, పాలనను గాలికొదిలేసిందని, ఆ పార్టీ నేతలు తపస్సు చేసినా ప్రజలు మళ్లీ ఓట్లు వేయరని చెప్పారు. సారంగాపూర్‌లో శనివారం ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పెట్టుబడి సాయం అందించారని కొనియాడారు. రైతు భరోసా ఎకరానికి ఏడాదికి రూ.15వేలు ఇస్తానని బీరాలు పలికిన రేవంత్‌రెడ్డి, కొంతమందికి ఎగ్గొట్టారని, ఇచ్చినోళ్లకు నామమాత్రంగానే ఇచ్చారని దుయ్యబట్టారు. ఈ లెక్కన చూస్తే రైతులకు ఎకరానికి రూ.25 వేలు రేవంత్ రెడ్డి సర్కార్ బాకీ పడ్డదని, వాటితోపాటు ఈ సీజన్‌లో కోత పెట్టిన రూ.1500 వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కౌలు రైతులకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తానని మాటిచ్చి మోసం చేశారని ధ్వజమెత్తారు. ధాన్యానికి రూ.500 బోనస్ బోగస్ అయిందన్నారు. ఆడబిడ్డల పెండ్లికి తులం బంగారం ఎప్పుడిస్తరో చెప్పాలన్నారు. మహిళలకు ఇస్తానన్న రూ.2500 భృతి ఏమైందని ప్రశ్నించారు. పథకాల అమలును వ్యాపార ధోరణితో చూడొద్దని, ముఖ్యమంత్రిగా ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తేలు రాజు, ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ మెంబర్ ఎండబెట్ల ప్రసాద్, మాజీ సర్పంచ్ బైరి మల్లేశ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ ఒడ్నాల లావణ్య-జగన్, యూత్ అధ్యక్షుడు మదన్, నాయకులు సాంబారి గంగాధర్, అత్తినేని నరేశ్, చుక్క అంజన్న, సాతాల్ల రమేశ్, శేఖర్ శ్రీధర్, భాస్కర్ నాయక్, బాదినేని వెంకటేశ్, సుమన్, శ్రీను పాల్గొన్నారు.

జగిత్యాల: జిల్లా కేంద్రంలో యోగాసనం వేస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్, అధికారులు

ధర్మపురి: పట్టణంలో యోగాసనం వేస్తున్న అభ్యాసకులు

ఘనంగా యోగా దినోత్సవం

- ఆసనాలు వేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

జగిత్యాల/ధర్మపురి/మల్యాల/కొడిమ్యాల/ పెగడపల్లి/ కథలాపూర్/ వెల్గటూర్/ మేడిపల్లి/ మల్లాపూర్/ ఇబ్రహీంపట్నం/ కోరుట్లరూరల్/ సారంగాపూర్/ జగిత్యాల రూరల్, జూన్ 21: జిల్లా వ్యాప్తంగా శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాగా, జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో జిల్లా ఆయూష్ విభాగం, స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించగా, కలెక్టర్ సత్యప్రసాద్ హాజరై జిల్లా అధికారులు, క్రీడాకారులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యోగాను జీవనశైలిలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే, గీత విద్యాలయం మైదానంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ డాక్టర్ భీమనాతిని శంకర్, యోగా శిక్షకులు డాక్టర్ గుండేటి ధనుంజయ, గడ్డం పూర్ణిమ, ఆవాస కమిటీ సభ్యులు ఎన్నమనేని అశోక్‌రావు, బెజ్జంకి సంపూర్ణాచారి, తుంగూరి సురేశ్, మల్లేశం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, నాయకులు యోగాసనాలు వేశారు. అలాగే, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో యోగా టీచర్ సంతోష్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీలత, సుజాత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ, అధ్యాపకులు ప్రమోద్‌కుమార్, వరప్రసాద్, మల్లికార్జున్, వాసవి, రాంచందర్, జమున, జ్యోష్ణ, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు. ధర్మపురి పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామ్‌సుధాకర్‌రావు ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. మార్నింగ్ వాకర్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆసనాలు వేశారు. మల్యాల మండల కేంద్రంలోని సాయిశ్రీ విద్యాలయంతో పాటు తాటిపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, దయానంద్, ప్రశాంత్‌కుమార్, మానస, వేణు, గంగారాం, రమేశ్ పాల్గొన్నారు. కొడిమ్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో మైభారత్ (నెహ్రూ యువ కేంద్రం) ఆధ్వర్యంలో, నాచుపల్లి జేఎన్టీయూలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ వేణు, ప్రధానోపాధ్యాయుడు విజయేంద్ర, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పొలవేణి భూమేశ్, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు. పెగడపల్లిలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో యోగా గురువులు కముటం గంగారాం, చింతకింది కిశోర్, రాజమల్లు ఆధ్వర్యంలో యోగాపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యోగా గురువు, దివ్యాంగుడు కముటం గంగారాం వేసిన యోగాసనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో మహేందర్, ఎంఈవో సులోచన, ఏపీవో అనిల్, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాయికల్ పట్టణంతో పాటు కథలాపూర్, వెల్గటూర్, ఎండపల్లి, మేడిపల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు, రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పొదెల రామకృష్ణ, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సారంగాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. జగిత్యాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో హార్ట్‌ఫుల్ నెస్ ఫౌండేషన్ మెడిటేషన్ ట్రైనర్ మంచాల కృష్ణ బాలికలకు యోగా, ధ్యానం చేసే విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ తిరుపతి, ప్రోగ్రామ్ అధికారి తిరుపతి రెడ్డి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి: జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

మల్లాపూర్: నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళి

జగిత్యాల/మెట్‌పల్లి/మల్లాపూర్/వెల్గటూర్, జూన్ 21: మెట్‌పల్లి పట్టణంలో విశ్వబ్రాహ్మణ మనుమయ, స్వర్ణకారుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. కొత్త బస్టాండ్ సమీపంలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా సంఘాల అధ్యక్షులు కొండ మురళి, మహేశ్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి అఖిల భారత విశ్వకర్మ పరిషత్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ మండలాధ్యక్షుడు మానాల నాగయ్య, ఉపాధ్యక్షుడు మద్దెనపల్లి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు దొంతి సుభాష్, నాయకులు, సభ్యులు, పాల్గొన్నారు. వెల్గటూర్‌లో జయశంకర్ చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తిరుమలాచారి, వడ్లాపురం తిరుపతి, నందయ్య, బ్రహ్మణపల్లి సతీశ్, తొగటి ప్రభాకర్, నరేందర్, కిషన్, ఈశ్వర్, శ్రీనివాస్, సత్యం, రవీందర్ పాల్గొన్నారు. జగిత్యాలలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి జిల్లా, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణాధ్యక్షుడు సంకోజి రమణ, తొగిటి గంగాధర్, శ్రీనివాస్, సీపెల్లి భూమయ్య, నరహరి, గాజోజు శివకుమార్, కర్ర సంఘం అధ్యక్షుడు కుంబోజి నారాయణ, రంగోజి నారాయణ, కొత్తపెల్లి శ్రీనివాస్, కోరుకంటి రాము, కొమ్మ రోజు రాజేందర్, శ్రీమంతుల హనుమాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు హంగామా

కోరుట్ల, జూన్ 21: పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో శనివారం సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమం అలరించింది. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా విద్యార్థులు చేసిన సినీ, జానపద నృత్య రూపకాలు ఆకట్టుకున్నాయి. క్రమశిక్షణ, అంకితభావం, ఉన్నత లక్ష్యంతో చదివి గొప్ప ఉద్యోగాల్లో స్థిరపడాలని కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ భారీ, అధ్యాపకుడు బట్టు హరికృష్ణ, ప్రిన్సిపాల్ పోతని నవీన్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

జగిత్యాల: జిల్లా కేంద్రంలో వంటకాలను ప్రదర్శించిన మహిళా సంఘాల సభ్యులు

వంటకాల ప్రదర్శన

జగిత్యాల/కోరుట్ల/మెట్‌పల్లిటౌన్/రాయికల్, జూన్ 21: అమృత్ 2.0 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలులో భాగంగా జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్ పట్టణాల్లో మెప్మా ఆధ్వర్యంలో శనివారం మహిళా సంఘాల సభ్యులకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులు వివిధ రకాల పిండి వంటలు తయారు చేసి ప్రదర్శించారు. కాగా, జగిత్యాలలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మెప్మా సిబ్బంది శ్రీనివాస్ గౌడ్, సునీత, రాణి, ఆర్పీలు పాల్గొన్నారు. రాయికల్‌లో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మెప్మా టీఎంసీ శరణ్య, ఆర్పీలు, కోరుట్ల పట్టణంలో కమిషనర్ మారుతీప్రసాద్, మెప్మా టీఎంసీ శ్రీరామ్‌గౌడ్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్, వార్డు ఆఫీసర్ మహమూద్, మెట్‌పల్లి పట్టణంలో మున్సిపల్ మేనేజర్ వెంకటలక్ష్మి, టీపీవో రాజేంద్రప్రసాద్, ఆర్వో అజ్మతుల్లా బేగ్, టీఎంసీ సోమిడి శివ, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మకుంట కాలనీలో పారిశుధ్య పనులు

- 'నమస్తే' కథనానికి స్పందన

సారంగాపూర్, జూన్ 21: రంగపేట గ్రామంలోని బతుకమ్మకుంట కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. 'నమస్తే తెలంగాణ'లో శనివారం 'సమస్యల వలయంలో బతుకమ్మకుంట కాలనీ' శీర్షికన కథనం ప్రచురితమైంది. కాగా, ఎంపీడీవో చౌడారపు గంగాధర్ స్పందించి గ్రామంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. దీంతో కార్యదర్శి గ్రామ పంచాయతీ సిబ్బందితో బతుకమ్మకుంట కాలనీలో మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టడంపై మాజీ ఉప సర్పంచ్ రామడుగు రవి, కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

మురుగు కాలువను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

నమస్తే తెలంగాణ CLASSIFIED

LOST
తేది:29/04/2025, మంగళవారం రోజున లింగాపూర్ నుండి అంతర్గాంకి వెళ్తుండగా మార్గమధ్యంలో నాయొక్క బ్యాగ్, అందులోని పాస్‌పోర్ట్, సంతకం చేసిన 15 చెక్కులు (UBI) బాండ్ పేపర్స్ & ప్రామిసరి నోట్స్ పోయినవి. దొరికిన వారు సంప్ర|| K.జగన్‌మోహన్‌రావు S/o. నారాయణరావు సెల్: 8374084369

FOR LEASE
★ Available 2 Plots for Lease, 1000 Sq.yards each side by side East & West Facing at Garden Retreat - Mulugu 0.5 Km from Rajiv Rahadhari /Manchirial Highway for Godowns. Interested Contact: 9849014717.
NT-342982

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రాష్ట్ర మంత్రిని కలిసిన టీఎన్జీవో నాయకులు

జగిత్యాల, జూన్ 21: రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తనకు కేటాయించిన చాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రిని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్ రెడ్డి కలిసి శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, హైదరాబాద్ సిటీ అధ్యక్షుడు శ్రీకాంత్, జగిత్యాల ట్రెసా అధ్యక్షుడు ఎండీ వకీల్, మహమూద్, రవీందర్, తదితరులున్నారు.

నాణ్యమైన విద్యాబోధన చేయాలి


తరగతి గదిలో విద్యార్థులతో కలిసి పాఠం వింటున్న కలెక్టర్ సత్యప్రసాద్

ఇబ్రహీంపట్నం, జూన్ 21: విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ ఉపాధ్యాయులకు సూచించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్ యాక్ట్ ప్లాంట్ ప్యానల్ ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యబోధన చేయాలన్నారు. పాఠశాలలో వంటగదిని పరిశీలించి వంట సరుకులు, పప్పు దినుసులు, నూనె, కూరగాయలు నాణ్యతతో ఉండాలని, విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వర్షపు నీరు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం తహసీల్ కార్యాలయానికి వెళ్లి భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి, ఆగస్టు 14వ తేదీ వరకు భూసమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ఆర్డీవో నక్క శ్రీనివాస్, జిల్లా విద్యాధికారి రాము, డీఆర్డీవో రఘువరన్, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, మండల విద్యాధికారి మధు, ప్రధానోపాధ్యాయుడు రాజన్న, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని వివాహిత ఆత్మహత్య

మెట్‌పల్లి రూరల్, జూన్ 21: అనారోగ్యంతో బాధపడుతూ ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామంలో జరిగింది. ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్‌కు చెందిన అంబటి శృతి(27) వివాహం ఏడాది క్రితం ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తికి చెందిన రాచమల్ల తిరుపతితో జరిగింది. ఆరు నెలల క్రితం తిరుపతి ఉపాధి కోసం దుబాయ్‌కి వెళ్లాడు. పదిహేను రోజుల క్రితం శృతి ఆత్మకూర్‌కు వచ్చి తల్లి గారింట్లో ఉంటున్నది. అనారోగ్యంతో పాటు ఆరు నెలలుగా ఒంటరిగా ఉంటుండడంతో మనస్తాపానికి గురైంది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇనుపరాడ్‌కు చున్నీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన విద్యార్థులు

రాయికల్, జూన్ 21: పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాల విద్యార్థులు 'నో బ్యాగ్ డే' సందర్భంగా రేగుంటలోని నివేదిత వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. వృద్ధులకు భోజనంతో పాటు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, ఇతర సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాల శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్‌కుమార్, ఉపాధ్యాయులు స్వామి, రమేశ్, గోపాల్‌రెడ్డి, రమ్య, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు మాజీ మంత్రి పరామర్శ

కమలాకర్ రావును పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, జూన్ 21: మండలంలోని వెనుగుమట్ల మాజీ సర్పంచ్ సురిగినేని కమలాకర్ రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. కాగా, ఆయనను శనివారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గోస్కుల జలంధర్, మాజీ ఎంపీపీ శంకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హన్మాండ్లు, నాయకులు గంది వెంకటమాధవరావు, ఎల్లాల నారాయణ రెడ్డి, అశోక్, లక్ష్మణ్ రావు, అజిత్ రావు, రంజిత్ రావు, గంగా రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

కొడిమ్యాల, జూన్ 21: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా మాతా శిశు సంరక్షణాధికారి జయపాల్ రెడ్డి సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన గర్భిణులను పరీక్షించి, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నరేశ్, పరమేశ్వరి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో లో-లెవల్ కల్వర్టు

శిథిలావస్థకు చేరి అధ్వానంగా మారిన లో-లెవల్ కల్వర్టు

పెగడపల్లిలోని విద్యుత్ ఉప కేంద్రం సమీపంలో లో-లెవల్ కల్వర్టు శిథిలావస్థకు చేరింది. కల్వర్టుకు రెండు వైపులా రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు పడడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా, హై-లెవల్ వంతెన నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ రూ.2.50 కోట్లు మంజూరు చేశారు. వంతెన నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా, కాంట్రాక్టర్ పనులు చేపట్టడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హై-లెవల్ వంతెన నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. కాగా, ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ ఆదిత్యను వివరణ కోరగా, టెండర్ పొందిన కాంట్రాక్టర్ మృతిచెందాడని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వంతెన నిర్మాణ పనులకు సంబంధించి తిరిగి టెండర్ పిలుస్తామని పేర్కొన్నారు. -పెగడపల్లి, జూన్ 21

భీమారం మండల విద్యుత్ అధికారులు, సిబ్బంది ఫోన్ నంబర్లు

మేడిపల్లి, జూన్ 21 : భీమారం మండల పరిధిలోని విద్యుత్ అధికారులు, సిబ్బందికి సెల్ నంబర్లు అందజేసినట్లు కోరుట్ల ఏడీఈ బొప్పరాతి రఘుపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్నెగూడెం ఏఈ 87124 86393, మన్నెగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ 87124 86390, దేశాయిపేట సబ్‌స్టేషన్ 87124 86384, గోవిందారం సబ్‌స్టేషన్ 87124 86385, వెంకట్రావుపేట సబ్‌స్టేషన్ 87124 86392, ఒడ్యాడ్ సబ్‌స్టేషన్ 87124 86391, మన్నెగూడెం లైన్ ఇన్‌స్పెక్టర్ లింబయ్య 87124 86386, గోవిందారం లైన్ ఇన్‌స్పెక్టర్ యూసుఫ్‌హుస్సేన్ 87124 86387, మన్నెగూడెం లైన్‌మెన్ సంపత్ 87124 86388, భీమారం లైన్‌మెన్ ధనుంజయ్ 87124 86383, గోవిందారం లైన్‌మెన్ కొమ్ము రాజేశ్ 87124 86389, మన్నెగూడెం అసిస్టెంట్ లైన్‌మెన్ గణేశ్ 76759 14362, రాగోజిపేట అసిస్టెంట్ లైన్‌మెన్ శ్రీధర్ 83412 81959, వెంకట్రావుపేట అసిస్టెంట్ లైన్‌మెన్ రంజిత్ 90325 06135, భీమారం అసిస్టెంట్ లైన్‌మెన్ సురేశ్ 94902 87001, మోత్కురావుపేట అసిస్టెంట్ లైన్‌మెన్ నరేందర్ 98494 95893, మన్నెగూడెం అసిస్టెంట్ ఇంజినీర్ అశోక్ 87124 86393, మన్నెగూడెం సబ్ ఇంజినీర్ ఎక్కలదేవి హరిప్రసాద్ 87124 86394 అని తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

మెట్‌పల్లి: యోగాసనం వేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు

మెట్‌పల్లి, జూన్ 21: నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మెట్‌పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. మెట్‌పల్లిలోని కోర్టు ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు. యోగ గురువు డాక్టర్ రాజరత్నాకర్ యోగసనాలు వేయించారు. అనంతరం యోగా గురువును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, జూన్ 21: యోగాతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని జూనియర్ సివిల్ జడ్జి పావని పేర్కొన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో శనివారం యోగా గురువు కస్తూరి రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాభ్యాస కార్యక్రమానికి ఆమె హాజరై యోగాసనాలు, ప్రాణాయమం, ధ్యానం చేశారు. అనంతరం న్యాయమూర్తి పావని మాట్లాడుతూ, ఉరుకులు, పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా, ధ్యానం ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్‌కుమార్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ నవీన్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాజశేఖర్, ఏజీపీ రాజేష్ ఖన్నా, న్యాయవాదులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో, సీ ప్రభాకర్ గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు.

రెవెన్యూ సదస్సుల్లో 941 దరఖాస్తులు

కథలాపూర్, జూన్ 21: మండలంలోని 19 గ్రామాల్లో భూ భారతి చట్టంపై గ్రామసభలు నిర్వహించగా వివిధ సమస్యలపై 941 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వినోద్ శనివారం తెలిపారు. మండలంలోని ప్రతీ గ్రామంలో భూ భారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ధర్మపురి, జూన్ 21: ధర్మపురి పట్టణంలోని నృసింహ ఏసీ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. యోగా డే సందర్భంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని ఫార్చున్ మెడికేర్ హాస్పిటల్ సౌజన్యంతో వైద్యులు 215 మందికి గుండె స్కానింగ్, 2డీఈకో, ఈసీజీ, బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ సేల్స్ మేనేజర్ రమేశ్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తుల పంపిణీ

జగిత్యాల, జూన్ 21: జిల్లా కేంద్రంలోని బాలసదన్‌లో చిన్నారులకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం బాలసదన్‌లోని వసతులను పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లికాసుబ్రహ్మణ్య శర్మ, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ బీ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి నిధుల మంజూరు

రాయికల్, జూన్ 21: రాయికల్ మండలం జగన్నాథపూర్-బోర్నపల్లి మధ్య వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 17.50 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వంతెన నిర్మాణంతో పాటు గిరిజన ఆవాస ప్రాంతాల వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయనున్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్ట్

మెట్‌పల్లి, జూన్21: సులువుగా డబ్బు సంపాదించడమే లక్ష్యంగా వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్‌వైరు, ఆయిల్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను మెట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ కిరణ్‌కుమార్ ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. కొంత కాలంగా వ్యవసాయ తోటలకు విద్యుత్ సరఫరాను అందించే ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి కాపర్‌వైరు, ఆయిల్ చోరీలకు పాల్పడుతున్న ముఠా కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో వెల్లుల్లకు చెందిన మోతె సాయి, మెట్‌పల్లి పట్టణానికి చెందిన పల్లపు మల్లేశంను అదుపులోకి తీసుకుని విచారించగా, చోరీలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకొన్నారు. వారిని అరెస్ట్‌చేసి, వంద కిలోల కాపర్‌వైరు, చోరీలకు వినియోగించిన టీవీఎస్ ఎక్సెల్ బైక్, ట్రాన్స్‌ఫార్మర్లను పగలకొట్టేందుకు ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. కేసును చాకచక్యంగా చేధించిన పోలీసులను ఎస్పీ అశోక్‌కుమార్, డీఎస్పీ రాములు ప్రత్యేకంగా అభినందించారు.

బాధిత కుటుంబానికి సాయం

మల్లాపూర్, జూన్ 21: మండల కేంద్రానికి చెందిన నారి తుక్కారం ఇటీవల మలేషియాలో అనారోగ్యానికి గురై మృతి చెందాడు. కాగా, శనివారం బాధిత కుటుంబ సభ్యులకు ఉదయం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, నగదు విరాళంగా అందజేశారు. ఇక్కడ సభ్యులు పంచతి బాలరాజ్, రుద్ర రాంప్రసాద్, తదితరులున్నారు.

పాఠశాలకు కలర్ ప్రింటర్ అందజేత

కోరుట్ల రూరల్, జూన్ 21: పైడిమడుగు జడ్పీ ఉన్నత పాఠశాలకు శనివారం రోటరీ క్లబ్ ముంబై నార్త్ వెల్ఫేర్ సెంటర్ ద్వారా పాఠశాల పూర్వ విద్యార్థి ఆడెపు శివరాములు కలర్ ప్రింటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆనంద్, వీడీసీ అధ్యక్షుడు గణేశ్, నాయకులు గోపాల్, కార్యదర్శి గంగజల, తదితరులు పాల్గొన్నారు.